క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



చెక్కు అందజేస్తున్న స్నేహితులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని విద్యానగర్‌కు చెందిన దాసోజు రమణాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో 1979–80 విద్యా సంవత్సరంలో అతనితో పాటు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి కలిసి చదువుకున్న తోటి విద్యార్థులు అతని కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో రూ.1.20 లక్షలను రమణాచారి కుమారుడు సాయికుమార్, కుతూరు శ్రావణిలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కొణతం సీతారాంరెడ్డి, నోముల మల్లేశం, కొణతం నారాయణరెడ్డి, నూకల సీతారాంరెడ్డి మాట్లాడారు. అనాథలైన రమణాచారి పిల్లల చదువుకు అయ్యే ఖర్చును కూడా మిగతా మిత్రుల సహకారంతో తామే భరిస్తామని హామీ ఇచ్చారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దొంతిరెడ్డి సంజీవరెడ్డి, అధ్యక్షుడిగా కోతి సంపత్‌రెడ్డి, కార్యదర్శిగా బి.ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆర్.శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీనివాస రాజు, సహాయ కార్యదర్శిగా వెంకన్నలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రామినేని శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు పైడిమర్రి వెంకటనారాయణ, కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పెద్ది అంజయ్య, ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెండి మకరతోరణం, కిరీటం బహూకరణ

నడిగూడెం : మండలంలోని నారాయణపురంలో గల రామాలయానికి అదే గ్రామానికి చెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి సతీమణి అట్లూరి సావిత్రమ్మ జ్ఞాపకార్థంగా శుక్రవారం రూ.1.50 లక్షల విలువైన వెండి మకరతోరణం, కిరీటం బహూకరించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి ఆలయ అభివృద్ధికి వందనపు సూర్యప్రకాష్‌రావు, వందనపు రవిచందర్‌లు రూ.55 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు చెన్నూరు వెంకటేశ్వర్లు, కేవీఎస్ ఎన్.గుప్త, కొండా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ తనిఖీ

మఠంపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను ఎంపీపీ ముడావత్ పార్వతీకొండా నాయక్, ఎంపీడీఓ జానకిరాములు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండానాయక్, సర్పంచ్ రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



మఠంపల్లిలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్

మఠంపల్లి : ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఆటో ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ కోరారు. శుక్రవారం మఠంపల్లిలో ఎస్‌ఐ ఇరుగు రవితో కలిసి రాజీవ్‌గాంధీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో అడ్డాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు రూ.5లక్షల వరకు బీమా, రుణ సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు హుస్సేన్, రాము, గోపి, గురువయ్య, కరుణాకర్ రెడ్డి, మహేష్, శ్రీరామ్మూర్తి, రవీందర్, నాగిరెడ్డి, జోసు, పాపయ్య తదితరులున్నారు.

బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం

కోదాడఅర్బన్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని బాలాజీనగర్ 7వ వార్డులో బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ దేవొట్టి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు బానోతు రమేష్, నాగేశ్వరరావు, శక్తి కేంద్ర కోఆర్డినేటర్ హనుమంతరావు, పురుషోత్తం, జగన్‌మోహన్‌రావు, రమేష్, వెంకటేష్, రవికుమార్, కల్యాణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో క్రీడా నిధులు రూ.10 వేలతో కొనుగోలు చేసిన క్రీడా సామగ్రిని శుక్రవారం ప్రదర్శించారు. హెచ్‌ఎం లతీఫ్, ఎస్‌ఎంసీ చైర్మన్ స్వప్న, పీడీ ఎం.రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



నేరేడుచర్లలో వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు



మఠంపల్లిలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు



హుజూర్‌నగర్ : వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు



కోదాడఅర్బన్ : బాప్టిస్ట్ చర్చిలో వస్త్రదానం చేస్తున్న పాస్టర్ యేషయ్య



హుజూర్‌నగర్‌రూరల్ : ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపీపీ

హుజూర్‌నగర్ : పట్టణంలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మొక్కలు నాటి, నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, పులిహోర పంపిణీ చేశారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరాంరెడ్డి, నాయకులు డాక్టర్ కేఎల్‌ఎస్ రెడ్డి, అట్లూరి హరిబాబు, పిచ్చయ్య, వెంకటనర్సమ్మ, చెవుల కవిత, కౌన్సిలర్లు శ్రీను, శంభయ్య, రాంగోపి, సౌజన్య ధనుంజయ్, ఫణికుమారి రామ్‌రెడ్డి, మంగమ్మ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత జాగృతి ఆధ్వర్యంలో..

భారత జాగృతి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ మిఠాయిలు పంచారు. జాగృతి రాష్ట్ర కార్యదర్శి, కౌన్సిలర్ కేఎల్‌ఎన్‌రావు, జాగృతి నాయకులు ఎస్‌కే మస్తాన్, కేఎస్‌ఎన్ రెడ్డి, నారాయణ, అజయ్, సుధాకర్ నర్సింహారావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కోదాడ మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీషా లక్ష్మీనారాయణ, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. యరగాని రామస్వామి, వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూరుగడ్డలో..

మండలంలోని బూరుగడ్డలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సర్పంచ్ షేక్ సలీమారంజాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం ఆదేమ్మ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, బీఆర్‌ఎస్ నాయకులు షేక్ అలీపాషా, గువ్వల ఆయోధ్య, రామస్వామి, గోపాల్, రాములు, వీరయ్య, సైదులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతో మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్‌లు కేక్ కట్ చేశారు. ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, మామిడి శ్రీనివాస్ గౌడ్, ఎలక నరేందర్‌రెడ్డి, వేమూరి సత్యనారాయణ, రామకృష్ణ, ఇందిర, షేక్ పాషా ఎల్.శ్రీనివాస్, రామయ్య, అంజయ్య, వెంకయ్య, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శశిధర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో..

గణపవరం క్రాస్ రోడ్డులో బీఆర్‌ఎస్ నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సభ్యులు రాయి రవి, పత్తిపాక లక్ష్మీనారాయణ, లింగయ్య, శ్రీనివాసరెడ్డి, సుంకర శ్రీను, గోవింద్‌గౌడ్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

అనంతగిరి : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు చార్లెస్, నాయకులు శంకర్‌నాయక్, రాఘవరెడ్డి, విశ్వేశ్వర రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, వెంకటప్పయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కేంద్రంలో..

కోదాడరూరల్ : మండలంలోని అశోక్‌నగర్‌లో గల మానసిక దివ్యాంగుల కేంద్రంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, కూచిపూడి ఎంపీటీసీ శంకర శెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంజి, ఉపేందర్, రాము, శ్రీను, జగ్గయ్య, కృష్ణ, యల్లయ్య, ప్రభాకర్, మనోహర్ తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని సీతారాంపురంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం చిన్నారులు, వృద్ధులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ నబీ, యూత్ మండల అధ్యక్షుడు వీరమల్ల సుందరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంగళరావు, వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

నడిగూడెం : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకవీడు : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, రవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్ పంపిణీ

నేరేడుచర్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు ప్రారంభించారు. పలు ఆస్పత్రిల్లో రోగులకు బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ యామిని వీరయ్య, కౌన్సిలర్ షేక్ బాషా, నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆదిరెడ్డి, వెంకటేశ్వర్లు, సుందరయ్య, శ్రీనివాస్, ఖరీముల్లా, లూకాస్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, రాజేష్, సైదిరెడ్డి తదితరులున్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, గంధం కృష్ణ, లాజర్, రామకృష్ణ, నారాయణ, రాంరెడ్డి, నగేష్, వెంకట్‌రెడ్డి, వీరయ్య, రాజ మహ్మద్ తదితరులున్నారు.

బాప్టిస్ట్ చర్చిలో దుస్తులు పంపిణీ

కోదాడఅర్బన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక నయానగర్‌లో ఉన్న బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు జానికి యేషయ్య, అబ్రహం, యేష్య, ప్రభుదాస్, ప్రకాష్, రూపస్, భాగ్యశ్రీ, జ్యోతి, విజయ, మేరమ్మ, మౌనిక, అరుణ, సునీత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : చిలుకూరులో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. అలాగే మండల ఉపాధి హామీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. జెర్రిపోతులగూడెంలో పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కె.శశిధర్‌రెడ్డి, ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య, జెడ్పీటీసీ శిరీషానాగేంద్రబాబు, ఎంపీటీసీ పద్మావెంకట్‌రెడ్డిలు మొక్కలు నాటి, కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మఠంపల్లి ప్రధాన రహదారి, మండల పరిషత్ కార్యాలయం, యాతవాకిల్ల, లాలితండా తదితర గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీపీ పార్వతీకొండానాయక్, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనరసింహరాజు, మాజీ ఎంపీపీ కొండానాయక్, కృష్ణంరాజు, నవీన్ నాయక్, నాగయ్యయాదవ్, జాలకిరణ్, బీవీరామారావు, రామచంద్రయ్య తదితరులున్నారు.



మునగాలలో..



చిలుకూరులో..



గరిడేపల్లిలో..



నడిగూడెంలో..



కోదాడరూరల్ : దివ్యాంగుల కేంద్రంలో..

అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు



పార్వతీరామలింగేశ్వరస్వామిని తాకిన సూర్యకిరణాలు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామిని సూర్యకిరణాలు తాకాయి. ఏటా మహాశివరాత్రికి ముందు రోజు, మహా శివరాత్రి రోజున అమ్మవారిని, శివలింగాన్ని సూర్యకిరణాలు తాకుతాయని ఆలయ ప్రధాన అర్చకుడు తెలిపారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎస్‌ఐ ఏడుకొండలు, తదితరులు

నడిగూడెం : రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్‌ఐ పి.ఏడుకొండలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మేఘన వెంచర్ ఆవరణలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీటీసీ గుండు శ్రీను, వార్డు సభ్యుడు మేకల గంగరాజు, ఎలుగూరి నాగరాజు, ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు, మీర్జా మోసిన్, వీరేష్, సతీష్, వినయ్, నరేందర్ రెడ్డి, వీరయ్య, లింగరాజు, భిక్షం పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నేరేడుచర్ల : మండలంలోని బురుగులతండాలో గల సోమప్ప సోమేశ్వర దేవాలయంలో శుక్రవారం శివరాత్రి ఉత్సవాలను ఎంపీపీ లకుమళ్ల జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్ఠించబోయే కాశీ నుంచి తీసుకొచ్చిన 8 శివలింగాలకు ఆలయ ప్రధాన అర్చకుడు ఇరుగంటి శ్రీనివాసశాస్త్రి వేద మంత్రోత్సవాల మధ్య అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల : పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లకుమళ్ల జ్యోతి కోరారు. శుక్రవారం మండలంలోని ముకుందాపురంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. శిబిరంలో 24 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్స, 20 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి రవినాయక్ తెలిపారు. తహసీల్దార్ సరిత, పశువైద్యాధికారి శ్రీకాంత్, సర్పంచ్ గంటా మల్లారెడ్డి, సిబ్బంది నర్సింహాచారి, సబీరా, భాస్కర్, గోపాలమిత్రలు రైతులు ఉన్నారు.

'కంటి వెలుగు'తో ప్రతి ఇంటికీ వెలుగు

నేరేడుచర్ల : కంటి వెలుగు పథకం ప్రతి ఇంటికీ వెలుగులు నింపుతుందని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 7వ వార్డు రాంపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి నాగిని, నాయకులు లూకాస్, వెంకటేశ్వర్లు, జాన్, చరణ్, సురేష్, నవీన్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.


ముకుందాపురంలో..

మండలంలోని ముకుందాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ లకుమళ్ల జ్యోతి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, సర్పంచ్ గంటా మల్లారెడ్డి, వైద్యాధికారి సీతామహాలక్ష్మి, వైద్య సిబ్బంది ఉన్నారు.

కంటి వెలుగు క్యాంపు ప్రారంభం

నడిగూడెం : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీరంగాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, ప్రత్యేక అధికారి డాక్టర్.అనిత, సర్పంచ్ ఎల్.నాగేశ్వరరావు, ఎంపీఓ ఎర్ర.లింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి డి.ప్రత్యూష, బండారు గుర్వయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'మిట్స్'లో ఫ్రెషర్స్ డే వేడుకలు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులు శుక్రవారం ఫ్రెషర్స్ డే, వీడ్కోల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, చైర్మన్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జ్ రాము, ఏఓ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

● ఎమ్మెల్యే సైదిరెడ్డి



హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

నేరేడుచర్ల : శివరాత్రి సందర్భంగా సోమప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆలయ కమిటీకి సూచించారు. శుక్రవారం మండలంలోని బురుగులతండాలోని సోమప్ప దేవాలయాన్ని ఆయన సందర్శించి జాతర ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం గత మూడేళ్లుగా ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం హోమం, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, నాగరాజు, సుదర్శన్, నాగు తదితరులున్నారు.

కనుల పండువగా కనకదుర్గమ్మ జాతర



జెర్రిపోతులగూడెంలో బీఆర్‌ఎస్ కోలాట ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడి కోలాట ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్‌లో సర్పంచ్ నలబోలు సుజాతాశ్రీనివాస్‌రెడ్డి వర్గం ఏర్పాటు చేసిన కోలాట ప్రదర్శనను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేవాలయాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్‌ఎస్‌లోని రెండో వర్గం ఎంపీటీసీ మద్ది పద్మా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి, ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, బేతవోలు సర్పంచ్ చంద్రకళ నాగయ్యలు ప్రారంభించారు. సీపీఐ నాయకుల సాంస్కృతిక కార్యక్రమాలను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు రాజు, వెంకటయ్య ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కొండాపురంలో..

మండలంలోని కొండాపురంలో కనకదుర్గమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభలతో ర్యాలీ నిర్వహించి ఆలయం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కగా బీఆర్‌ఎస్ పార్టీ వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. సీపీఎం, కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేనేపల్లి సుగుణమ్మ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

● ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడఅర్బన్ : జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, తాను ఎమ్మెల్యేగా ఉన్న పీరియడ్‌లోనే కోదాడ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టీయూడబ్ల్యూజే హెచ్ –143 జిల్లా కార్యవర్గం, కోదాడ నియోజకవర్గ నూతన కమిటీల ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పట్ల సీఎం కేసీఆర్ సానుకూల దృక్పథంతో ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమికి రూ.100 కోట్లు కేటాయించి జర్నలిస్టుల సంక్షేమానికి చేయూతనిస్తున్నారని తెలిపారు. అనంతరం ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షుడు సయ్యద్ఇస్మాయిల్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర చారిత్రాత్మకమన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటరత్నం, ఎంపీపీ కవిత, ప్రెస్ క్లబ్ జిల్లా కోశాధికారి రఘు, అక్కిరాజు సంపత్, గణేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

క్రీడలు ఆరోగ్యానికి దోహదం

మోతె : క్రీడలు ఆరోగ్యానికి దోహద పడుతాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంపురంతండాలో మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం తండాలో 12 మందికి రూ.12 లక్షల విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, ఎంపీటీసీ కవితమహేందర్, మండల యూత్ అధ్యక్షుడు జానీపాషా, పల్సు మల్సూర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి మృతి బాధాకరం

అనంతగిరి : మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గునుకుల వెంకటరెడ్డి మృతి బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం గుండెపోటుతో మృతిచెందిన వెంకటరెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీలు చుండూరు వెంకటేశ్వర్లు, చింత కవిత, బీఆర్‌ఎస్ నాయకులు పుల్లారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీని వాస్‌గౌడ్, నర్సిరెడ్డి, అఫ్జల్, నారాయణరెడ్డి తదితరులున్నారు.

పేదల సంక్షేమం వైఎస్సార్‌టీపీతోనే సాధ్యం

● జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



కండువా కప్పి వైఎస్సార్‌టీపీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు జల్లెపల్లి వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల : తెలంగాణలో పేదల సంక్షేమం వైఎస్సార్‌టీపీతోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జల్లెపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో వివిధ పార్టీలకు చెందిన పలువురు వైఎస్సార్‌టీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. తెలంగాణాలో కేసీఆర్‌దే బంగారు కుంటుంబం అయ్యింది కానీ బంగారు తెలంగాణ కాలేదని విమర్శించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఉచిత విద్యుత్, కరెంటు బిల్లుల రద్దు, 108, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేసి పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన కుమార్తె పాదయాత్ర ద్వారా పేదల కష్టాలను తెలుసుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌టీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురక శ్రీను, మండల పరిశీలకులు మర్రి రవీందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సూతారి శ్రీనివాస్‌రావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాదు మర్రి యశోధారెడ్డి, బల్సూపాటి రవి, కుక్కడపు ఉపేందర్, చిన్నపరెడ్డి, రాంరెడ్డి తదితరులున్నారు.